
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 341 ఎడిటర్: కె.యువరాజ్ ఆదివారం 20-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు





**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (వన్‌నేషన్):** విద్యార్థుల యూనిఫాం రూపకల్పన, పంపిణీపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. యూనిఫాంను మరింత ఆకర్షణీయమైన రంగుల్లో రూపొందించాలని, డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు తెరిచిన రోజే విద్యార్థులకు యూనిఫాంలు అందేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. యూనిఫాం, ఇతర విద్యా సామగ్రి పంపిణీపై నిర్వహించిన సమీక్షలో ఈ మేరకు సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది ఇప్పటికే ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జతను ఈ నెలాఖరులోగా అందించనున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులందరికీ నోట్‌బుక్స్ పంపిణీ కూడా పూర్తయిందని, హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన ఇతర సామగ్రిని కూడా అందించినట్లు అధికారులు వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్యను అంచనా వేసేటప్పుడు ప్రస్తుత సంఖ్యకు అదనంగా 10 శాతం వరకు తీసుకుని యూనిఫాంలు, ఇతర సామగ్రి కోసం ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికే విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందుబాటులో ఉండేలా

3లో

# పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం

**- ప్రతి కుటుంబానికీ ఇల్లు ఉండాలి - ఇదే లక్ష్యంగా పని చేస్తున్నాం - వైసీపీ పాలనలో అన్నీ కుంభకోణాలే - పేదలకు ఇళ్లు కట్టకుండా రుషికొండపై రాజభవనం నిర్మించుకున్నారు - పేదలకు పట్టాల పంపిణీలో సీఎం వెల్లడి**




**విశాఖపట్నం, సెప్టెంబర్ 19 (వన్‌నేషన్):** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ జాగా ఉండాలని, అందులో ఇల్లు కట్టుకొని శాశ్వత చిరునామా ఏర్పాటు చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. దీనికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విశాఖలో ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు పట్టాలు, కన్వేయన్స్ డీడ్లను ఆయన శనివారం పంపిణీ చేశారు. 11 మండలాల పరిధిలో 28,455 కుటుంబాలు సుమారు 19 లక్షల గజాల స్థలంలో ఈ ఇళ్లు నిర్మించుకున్నారు. శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభలో, వాటికి పట్టాలను సీఎం అందించారు. " 2024లో ఓటు కూటమికి వేసి మంచి పనిచేశారు. ఆ ఓటు మీకు ఆస్తిహక్కు ఇచ్చింది. తలరాతను మార్చింది. భయం స్థానే భరోసా ఇచ్చింది. విధ్వంసం బదులు వికాసం ఇచ్చింది.

నిరాశను పోగొట్టి ఆశలు కల్పించింది" అని తెలిపారు. ఇది పేదలకు పట్టాల పంపిణీయే కాదు...వారి ఆత్మగౌరవానికి పట్టాభిషేకం అని సీఎం వ్యాఖ్యానించారు. "ప్రజలకు కూడు..గూడు..గుడ్డ అనేది టీడీపీ సృష్టికర్త ఎన్టీఆర్ ఆశయం. దానినే స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళుతున్నాం." అని పేర్కొన్నారు. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని, వివిధ జిల్లాల్లో 12 వేల కుటుంబాలకు క్రమబద్ధీకరణ పట్టాలు ఇచ్చామని తెలిపారు. విశాఖలో మరో పది వేల మందిని గుర్తించామని, పంచ గ్రామాల్లో 12,149 మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. "అది దేవదాయ శాఖ భూమి. కోర్టులో వివాదం ఉంది. అది కూడా పరిష్కరించి మొత్తం మరో 22 వేల మందికి పట్టాలు ఇస్తాం. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పుడే కలెక్టర్‌కు

2లో




**నగోయ, సెప్టెంబర్ 19:** ప్రతీ నాలుగేళ్లకోసారి ప్రపంచ క్రీడాభిమానులను పలకరించే ఆసియా గేమ్స్ శనివారం అంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. రెండు గంటలపాటు జరిగిన ఈ వేడుకలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జపాన్ ఆతిథ్యమిస్తున్న ఈ క్రీడల్లో 45 దేశాల నుంచి 11 వేల మంది అథ్లెట్లు బరిలోకి దిగబోతున్నారు. వీరి మధ్య 43 క్రీడాంశాల్లో పోటీ జరుగనుంది. అక్టోబరు 4 వరకు జరిగే ఈ గేమ్స్‌లో 469 స్వర్ణ పతకాలను బహూకరించనున్నారు. అయితే ఇప్పటికే బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలు కూడా ఆరంభమయ్యాయి. వేడుకల్లో భాగంగా 'హార్మోనిక్ హార్ట్ బీట్' అనే ఇతివృత్తంతో జపాన్ తమ క్రీడా చరిత్రలో మూడోసారి ఆసియా క్రీడాకారులకు స్వాగతం పలికింది. 1958, 1994లోనూ జపాన్‌లో ఈ గేమ్స్ జరిగాయి. 30 వేల మంది ప్రేక్షకులతో కిక్కిరిసిపోయిన మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో.. హృదయం ఆకారంలో ఏర్పాటు చేసిన వేదిక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అలాగే ఈ అద్భుత వేడుకల్లో స్థానిక ఐచి పారిశ్రామిక సాంకేతికను శాస్త్రీయ కళతో మేళవిస్తూ కళాకారులు చేసిన నృత్య రూపకం వహ్వా అనిపించింది. అలాగే జెండాను ఊపుతున్న భారీ రోబోట్ చేయిని కూడా ప్రదర్శించారు. వేడుకల మధ్యలోనే జపాన్ చక్రవర్తి నరుహిటో 20వ ఆసియా క్రీడలను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. సంగీత దర్శకుడు టారో హాకసే, స్థానిక మ్యూజిక్ బాండ్ ఐఎన్ఐ తమ సంగీత, ఆట పాటలతో హోరెత్తించారు. జపాన్ మాజీ స్విమ్మర్ కొసుకే కిటజిమా ఆసియాగేమ్స్ టార్చిని స్టేడియంలోకి తీసుకొచ్చాడు. ఆసియా క్రీడల ఆరంభ వేడుకల్లో భారత జాతీయ పతాకధారులుగా షూటర్ మను భాకర్‌తో పాటు కబడ్డీ ప్లేయర్ పవన్ సెహ్రావత్ వ్యవహరించారు.




**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (వన్‌నేషన్):** రాష్ట్రంలోని విద్యార్థులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించడంతో పాటు వారిని ఉద్యోగాలకు సిద్ధం చేసే లక్ష్యంతో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK), డెల్ టెక్నాలజీస్ మధ్య కీలక అవగాహన ఒప్పందం (MoU) కుదిరింది. 'ఉడాన్' కార్యక్రమం అమలులో భాగంగా ఈ భాగస్వామ్యం కొనసాగనుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 25 శిక్షణ కేంద్రాల్లో 5,500 మంది విద్యార్థులకు మూడు నెలలపాటు శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. 'ఉడాన్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), క్లౌడ్ కంప్యూటింగ్, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ స్కిల్స్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తామని మంత్రి తెలిపారు. ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల యువతకు కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందేలా కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. 'ఎడ్యుకేషన్ నుంచి స్కిల్లింగ్.. స్కిల్లింగ్ నుంచి ఉద్యోగాలు' అనే లక్ష్యంతో 'ఉడాన్' కార్యక్రమాన్ని రూపొందించినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. ఉద్యోగ అవకాశాలతో పాటు అప్రెంటిస్‌షిప్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు కూడా విద్యార్థులకు అవకాశాలు కల్పించడంపై దృష్టి పెడుతున్నామని చెప్పారు. IIT ఢిల్లీ రూపొందించిన కరిక్యులమ్‌తో శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి డెల్ టెక్నాలజీస్ సాంకేతిక సహకారం అందించనుందని తెలిపారు. విద్యార్థులు చదువుకుంటూనే భవిష్యత్ ఉద్యోగాలకు సిద్ధమయ్యేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి పేర్కొన్నారు. ట్రైనింగ్ నుంచి ఎంప్లాయ్‌మెంట్ వరకు పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంలో TASK--Dell భాగస్వామ్యం కీలకంగా ఉంటుందని శ్రీధర్‌బాబు తెలిపారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?



బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?

అయితే రండి...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# మన అంగన్వాడి-మన బాధ్యత ఆధ్వర్యంలో పోషణ్ మహా-కార్యక్రమం







**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 19 (వన్ నేషన్ ప్రతినిధి):** నందవరం మండలం కనకవీడు గ్రామంలో అంగన్వాడి సెంటర్ 3 నందు మన అంగన్వాడి-మన బాధ్యత ఆధ్వర్యంలో పోషణ్ మహా-కార్యక్రమం విజయవంతంగా జరపాలని ICDS సూపర్వైజర్ గురు శేఖరమ్మ ఆదేశాల మేరకు పోషణ ఆరోగ్యం. చిన్నారుల ఎదుగుదల గర్భిణీలు. బాలింతల ఆరోగ్యంపై ప్రజలను చైతన్యుల్ని చేయాలన్నారు ప్రతి ఒక్క కుటుంబానికి పోషణ సందేశం చేరువయ్యేలా అందరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు 0.5 సంవత్సరాల పిల్లల తల్లులు మరియు అంగన్వాడి కార్యకర్త శమీ మున్నిస బేగం. ఆయా దస్తగిరమ్మ పాల్గొన్నారు.

## ఫ్యానుకు ఉరివేసుకున్న టీచర్



**ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (వన్ నేషన్):** మృతురాలు సుజాత, వయస్సు 52 సం॥లు, టీచర్ గా వర్డ్ అండ్ డీడ్ స్కూల్, హయాత్ నగర్ నందు పని చేస్తుంది. గత 9 సంవత్సరాల నుండి మృతురాలి భర్త స్వామి ఆరోగ్యం బాగలేక బెడ్ రెస్ట్ లో ఉన్నాడు.అప్పటి నుండి మృతురాలు మానసికంగా వత్తిడి గురి అయి,తేదీ 18.09.2026 రోజు ఉదయం 06.15 గంటలకు తన బెడ్ రూమ్ నందు చీర తో ఫ్యాను కు ఉరివేసుకొని వ్రేలడుతుండగా, మృతురాలు చిన్న కూతురు నిస్సి చూసి అమ్మమ్మకు చెప్పి, ఇరువురు కలిసి మృతురాలిని ఉరి నుండి క్రిందికి దింపగా అప్పటికి మృతురాలు చనిపోయి ఉన్నది. మృతురాలి మరణం పై ఎలాంటి అనుమానం లేదు. మృతురాలి పెద్ద కూతురు వినయ ధరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించనైనది.

## కత్తితో దాడి చేసిన నిందితుడు



**ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (వన్ నేషన్):** దంగేటి భుజంగరావు S/o వెంకట్ రెడ్డి వయస్సు: 72 సం.లు అనే వ్యక్తి వనస్థలిపురం ఎన్‌జిఓ కాలనీ పాల బూత్ నిర్వహిస్తుంటాడు. ఇతడు గుర్రంగూడ లో నివాసం ఉంటాడు. గతంలో శివేందర్ సింగ్ అనే వ్యక్తి భుజంగరావు దగ్గర 2ఎక్రాల ప్లాట్ కొనుగోలు చేయటం జరిగింది. ఇట్టి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు వచ్చి , ప్రస్తుతం కోర్ట్ లో కేసు నడుస్తుంది. ఇట్టి విషయం మనసులో పెట్టుకొని శివేందర్ సింగ్ అనే వ్యక్తి తేదీ: 18.09.2026 ఉదయం సుమారు 05:30 గంటలకు, దంగేటి భుజంగరావు వాహనంపై పాల బూత్‌కు వెళ్తుండగా ఎన్‌కేడీ నగర్ ఆ రోడ్ వద్ద నిందితుడు అతన్ని అడ్డగించి కత్తితో దాడి చేశాడు. గాయపడిన భుజంగరావును వెంటనే ఎల్.బి. నగర్ కామినేని ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి, సెప్టెంబర్ 19 (వన్ నేషన్):** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభ వంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి భీమ్‌రెడ్డి నగర్, గ్రీన్ సిటీ, వెస్ట్ భీమ్‌రెడ్డి నగర్ మరియు మేడిపల్లి బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణను ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డిం చారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరూ సుఖ సంతో షాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిం చారు. ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**- మండపాలను సందర్శించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్...**





**బోడుప్పల్ /సెప్టెంబర్ 19/వన్ నేషన్ :** బోడుప్పల్ డివిజన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధల తో, కోలా హలంగా కొనసాగుతున్నా యి. ఈ వేడుకల్లో భాగంగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పలు గణేష్ మండపాలను సందర్శించి గణనాథు డిని దర్శించుకున్నారు.డివిజన్ లోని ఎన్ఎస్ కాలనీ, కళా నగర్, హేమా నగర్ ప్రాంతా ల్లో ఏర్పాటు చేసిన వినా యక మండపాలను ఆయన సందర్శించారు. ఈ సంద ర్భం గా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలంతా సుఖసంతోశ్తవాలతో ఉండాలని ఆకాం క్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వ హించిన అన్నదాన వేడుకల్లో ఆయన ఉత్సాహంగా పాల్గొని, భక్తు లకు స్వయంగా అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాల ను ప్రజలంతా భక్తిభావంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక యువత అందరూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు కుండా, సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయడం అభినందనీయ మని కొనియాడారు. సాంప్ర దాయాన్ని కాపాడుతూ పండుగలను శాయుత వాతావరణంలో నిర్వహించు కోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బోడుప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి, బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి, ధనాల యాదగిరి, సుమన్ నాయక్, విశ్వం గుప్తా, సింగిరెడ్డి పద్మా రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక మండపాల వద్ద రోడ్డు భద్రత

**- ట్రాఫిక్ నియమాల పై అవగాహనా -- నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ**





**ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (వన్ నేషన్):** వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నాగోల్ పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కాలనీల్లోని వినాయక మండపాల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డ్రగ్స్ నియంత్రణ, మహిళలపై వేధింపులు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై ప్రజలకు సూచనలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మండపాల వద్ద మహిళలు, బాలికలను వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీ, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎవరికీ ఇవ్వవద్దని సూచించారు.

రోడ్డు భద్రతపై కూడా ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, రాంగ్‌రూట్ ప్రయాణం చేయవద్దని సూచించారు. మండపాల వద్ద వాహనాలను రోడ్డుపై నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

"ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సహకరిస్తే వినాయక వేడుకలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించవచ్చని బండ్లగూడ లోని రాజీవ్ సహభావన అపార్ట్మెంట్స్ మరియు తట్టి అన్నారం లోని అన్నవరపు సత్య నారాయణ కాలనీ నందు నిర్వహించిన కార్యక్రమం లో నాగోల్ సీఐ మక్బూల్ జానీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లారెడ్డి, ట్రాఫిక్ హెచ్‌సి నర్సింహా సి దశరథ, ఎస్సై సూర్య, ఎస్‌జిహెచ్ సహచారి లక్ష్మి కవిత పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం

(1వ పేజీ తరువాయి)

ఆదేశిస్తున్నా. గత ప్రభుత్వం పట్టాదారు పుస్తకాలపై వారి బొమ్మలు వేసి ఇచ్చింది. ఇప్పుడు మేం రాజముద్ర వేసి ఇస్తున్నాం. అదే తేడా." అని వ్యాఖ్యానించింది. ఇప్పటికే 5.5 లక్షల మందికి ఇళ్లు కట్టించి ఇచ్చామని, మరో 5.52 లక్షల మందికి ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్రానికి 91 ప్రాజెక్టుల ద్వారా 5,37,761 కోట్ల పెట్టుబడులు తెచ్చామని, వాటి ద్వారా మూడు లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వివరించారు.

"రాష్ట్రంలో విశాఖపట్నం తలసరి ఆదాయమే ఎక్కువ. దీనిని విశ్వనగరంగా అభివృద్ధి చేస్తాం. గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్, గ్రీన్ ఎనర్జీ, ఐటీ పరిశ్రమలు...ఇలా అనేకం రప్పిస్తున్నామన్నారు. భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు తెచ్చాం. అది గేమ్ చేంజర్ అవుతుంది."

"గత ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడికక్కడ 145 లక్షల టన్నుల చెత్త నిల్వ చేసి వెళ్లిపోయింది. అదంతా తొలగించి, వ్యర్థాల నుంచి సంపద సృష్టిస్తున్నాం. ఈ ఏడాది ఎల్‌నినో వల్ల ప్రపంచవ్యాప్తంగా అంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది 50 శాతమే వర్షం కురిసింది. ఇలాంటి సమస్యలను నేను ముందే ఊహించి, పోలవరం ఎడమ కాలువను పూర్తి చేసి విశాఖకు నీరు తెచ్చే విధంగా ప్రణాళిక అమలు చేశాను. ఎన్ని టీఎంసీలు కావాలన్నా విశాఖకు తెస్తాం. ఇక్కడి నుంచి గోదావరిని వంశధారకు అనుసంధానం చేస్తాం." రాష్ట్రంలో 2019-2024 పరిపాలన ఒక పీడ కల. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారు. నాటి పాలనలో అన్నీ కుంభకోణాలే. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ చేశారు. ఉత్తరాంధ్రలో భూములు చెరబట్టారు. భూముల రీసర్వే పేరుతో సమస్యలు సృష్టించారు. పేదలకు ఇళ్లు కట్టకుండా వారి కోసం రుషికొండపై రాజభవనం నిర్మించుకున్నారు. దానిని ఏమి చేయాలో ఇప్పుడు అర్థం కావడం లేదు. మోదీ, పవన్ కల్యాణ్, నేను అధికారంలో ఉండగా అవినీతి జరగనివ్వబోం. 2047 నాటికి వికసిత్ భారత్‌లో ఏపీని నంబర్‌వన్‌గా నిలుపుతాం." అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# విశాఖకు గోదావరి జలాలు

**- రోజుకు 2 టీఎంసీలు ఇస్తాం... - వచ్చే ఏడాది నుంచి నీటికి కొరతే ఉండదు - నగర అభివృద్ధిని ఎవరూ ఆపలేరు - పేదలకు పట్టాల పంపిణీ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 19 (వన్ నేషన్):** విశాఖపట్నానికి త్వరలో రోజుకు రెండు టీఎంసీల నీటిని అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో శనివారం మధ్యాహ్నం నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. డేటా సెంటర్ల రాకతో విశాఖలో నీటి కొరత వస్తుందంటూ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, అది నమ్మవద్దన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దాంతో తీవ్రమైన నీటి కొరత వచ్చిందన్నారు. వచ్చే ఏడాది నుంచి నీటికి ఎటువంటి సమస్య ఉండదని ఆయన భరోసా ఇచ్చారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకు వచ్చిన గోదావరి జలాలను విశాఖకు తీసుకువస్తామని, అందుకు అవసరమైన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించానన్నారు. రెండు టీఎంసీలు సరిపోవు అంటే 10/15/20 టీఎంసీలు... ఎంత నీరు కావాలంటే అంత తీసుకువస్తామని చెప్పారు. పరిశ్రమలకు, తాగునీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేకమైన పైపులైన్ల ద్వారా ప్రతి ఇంటికీ నీరు చేరేలా ప్రణాళిక తయారుచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రులు, జిల్లా అధికారులు, నాయకులు నీటి సమస్యపైనే చర్చించానన్నారు.

### విశాఖ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు

విశాఖపట్నానికి పెద్దఎత్తున పరిశ్రమలను తీసుకు వస్తున్నామని, ఈ నగరం అభివృద్ధిని ఎవరూ ఆపలేరని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గత రెండేళ్లలో రూ.2.21 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని, వాటి ద్వారా 1.86 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. విశాఖ ఉక్కు...ఆంధ్రుల హక్కు అని సాధించుకున్న స్టీల్‌ప్లాంటుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.11,440 కోట్ల ఆర్థిక సాయం ఇప్పించి, దానిని మళ్లీ గాడిలో పెట్టామన్నారు. మాది విశాఖపట్నం...అని ఇక్కడివారు గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పరిశ్రమలు తేవడం తన బాధ్యత అని, వాటిని సద్వినియోగం చేసుకొని, పేదరికం నుంచి బయటపడాలని పిలుపునిచ్చారు. సింహాద్రి అప్పన్న, కనకమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో నగరానికి మంచి చేస్తానని, అంతా సంతోషంగా ఉండాలనేదే తన అభిమతమన్నారు.

### త్వరలో పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం

ఇప్పుడు పదకొండు మండలాల పరిధిలో పేదలకు రూ.8,874 కోట్ల విలువైన పట్టాలు ఇచ్చి వారి ఆత్మగౌరవానికి పట్టాభిషేకం చేశామని, త్వరలో పంచగ్రామాల భూ సమస్యకు కూడా కోర్టు నుంచి పరిష్కారం తెచ్చి 12,149 మందికి పట్టాలు ఇస్తామన్నారు. వారితో పాటు విశాఖలో మరో పది వేల మందికి పట్టాలు ఇవ్వాలని గుర్తించామన్నారు. ఇదే పనిపై ఉండాలని కలెక్టర్‌ను ఆదేశించానన్నారు. నగరంలో పరిశుభ్రత బాగుందని, పచ్చదనం పెంపుపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. రుషికొండపై వైసీపీ నిర్మించిన భవనంపై కూడా త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు.

# రక్త బంధం కన్నా ఎక్కువ భూ బంధం



**హైదరాబాద్/మన్సూరాబాద్, సెప్టెంబర్ 19 (వన్ నేషన్):** రూపాయి.. రూపాయి కూడబెట్టుకుని ఒక సామాన్యుడు భూమిని కొనుగోలు చేస్తాడని, రక్త బంధం కన్నా ఎక్కువ భూ బంధం ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కష్టపడి సంపాదించిన స్థలం వివాదాల్లోకి వెళ్తే... ఆ యజమాని బాధ ఊహకు అందందని, రాష్ట్రంలో ఏ ఒక్కరూ అలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు భూ సమస్యలపై త్వరలో ప్రజలకు తీపి కబురు అందుతుందని తెలిపారు. 22ఏ సమస్యకు త్వరలోనే ముగింపు పలుకుతామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో సీఎం 12 అంశాలను ప్రస్తావించగా, వాటిలో రెండు అంశాలపై ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని 64 కాలనీల్లో 118 జీవో బాధితులు ఉండగా, 36కాలనీల్లో ఉంటున్న వారికి సేల్ డీడ్ పత్రాలను శనివారం సాయంత్రం ఆయన అందజేశారు. సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో పొంగులేటి మాట్లాడారు. అంతకుముందు సింగరేణి పరిధిలో ఇళ్ల స్థలాల సమస్యపై ఆయన సమీక్ష నిర్వహించారు. మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న సమయంలో ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని రేవంత్‌రెడ్డి నిలబెట్టుకున్నారన్నారు. గత ప్రభుత్వ హయాం నుంచే ఎల్బీనగర్‌లోని భూములపై నిషేధిత ఉత్తర్వులు ఉన్నాయని, నెల రోజుల్లోగా మొత్తం సమస్యను పరిష్కరించి 118జీవో బాధితులందరికీ సేల్‌డీడ్‌లు అందజేస్తామన్నారు. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ఇదే జీవో కారణంగా ఇబ్బందులు పడుతున్న వారికీ ఊరట కల్పిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఇళ్ల స్థలాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సేవలు వెలకట్టలేనివని, దశాబ్దాలుగా ఇళ్ల స్థలాల హక్కు పత్రాల కోసం వారు నిరీక్షిస్తున్నారని తెలిపారు.

# యూనిఫాంపై కొత్త డిజైన్లు

(1వ పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారని సీఎం పేర్కొన్నారు. వచ్చే ఏడాది కూడా నాణ్యత విషయంలో రాజీ లేకుండా, విద్యార్థులకు సకాలంలో సామగ్రి అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# పీర్జాదిగూడ 10వ డివిజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా తవిటి ప్రశాంత్ కుమార్ నియామకం



**మేడిపల్లి, సెప్టెంబర్ 19 (వన్ నేషన్):** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ 10వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా తవిటి ప్రశాంత్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్, 10వ డివిజన్ అధ్యక్షుడు బండి శ్రీరాములు, మాజీ మేయర్ అమర్ సింగ్ మరియు మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్‌లకు ప్రశాంత్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.?పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుం టూ, అప్పగించిన బాధ్యత లను సమర్థ వంతంగా నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు. రాబోయే కాలంలో పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ప్రశాంత్ కుమార్ ఈ సందర్భంగాపేర్కొన్నారు.

# మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అలుగువెల్లి సుదర్శన్ రెడ్డి నియామకం



**మేడిపల్లి, సెప్టెంబర్ 19 (వన్ నేషన్):** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అలుగు వెల్లి సుదర్శన్ రెడ్డి నియమి తులయ్యారు. ఈ నియామ కం పట్ల సుదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ.. మేడ్చ ల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపా రు. ఈ సందర్భంగా బోడుప్ప ల్ మాజీ కార్పొరేటర్ సింగి రెడ్డి పద్మారెడ్డి.. అలుగువెల్లి సుదర్శన్ రెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి నిరంత రం కృషి చేయాలని, ప్రభు త్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేర వేయాలని సూచించారు. భవిష్యత్తులో సుదర్శన్ రెడ్డి మరిన్ని రాజకీయ ఉన్నత శిఖరాలను అధిరోహించా లని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# టిజిపిఎస్సి పారదర్శకంగా వ్యవహరించాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (వన్‌నేషన్):** టిజిపిఎస్సి నియామక ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని అభ్యర్థుల తరఫున ఆదిత్య బొమ్మా డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు పోస్టింగులు ఇచ్చినా, వారి ప్రిలిమ్స్ హాల్‌టికెట్ నంబర్లను బహిర్గతం చేయలేదన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్ హాల్‌టికెట్ల వివరాలను వెల్లడించి అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. నోటిఫికేషన్లలో మొదటి నుంచే స్పష్టమైన నిబంధనలు పేర్కొనాలని, ఆర్టిఐ ద్వారా కోరిన సమాచారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అభ్యర్థులు ప్రతి అంశాన్నీ కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి లేకుండా టిజిపిఎస్సి సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. పరీక్షలు, నియామక ప్రక్రియకు సంబంధించిన అన్ని వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని ఆదిత్య బొమ్మా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇజ్జస్, మురళీధర్, మోహన్ రమావత్, శేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (వన్‌నేషన్):** శేరిలింగంపల్లి న్యూ హఫీజ్ పేట్ సుభాష్ చంద్ర బోస్ నగర్ కాలనీ లో వినాయకుడు లడ్డు పాటలో సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఆరేపల్లి సంభ శివ గౌడ్ బరి మొత్తం చెల్లించి ప్రసాదాన్ని దక్కించుకోవడం జరిగింది.

# త్రిబుల్ ఇంజన్ గ్రోత్‌తో ఎన్డీఏ పాలన: మాధవ్



విశాఖపట్నం, సెప్టెంబర్ 19 (వన్ నేషన్): అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో డబుల్, త్రిబుల్ ఇంజన్ గ్రోత్‌తో ఎన్డీఏ పాలన కొనసాగు తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నా రు. పట్టా లు, కన్వేయన్స్ డీడ్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లా డారు. 'ప్రజలకు జనరంజకమైన పాలన అందించే పనిలో భాగంగా కూటమి ఐక్యత కాపాడుకోవాలి. విశాఖపట్నంలో జరుగుతున్న నేటి కార్యక్రమం నగర చరిత్రలో మర్చిపోలేని ఘటన. పేదలు ఉంటున్న నివాసం, స్థలం వారి సొంతమైంది. వారి కల సాకారమైంది. అందుకు సీఎం చంద్రబాబు చొరవ చూపారు. 2014-19లో విశాఖలో 62 వేల మంది పేదలకు చంద్రబాబు పట్టాలు ఇవ్వగా, ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్లు ఇవ్వలేదు. తిరిగి చంద్రబాబ సీఎంగా వచ్చిన తరువాత నగరంలో పేదలకు గతంలో ఇచ్చిన పట్టాలకు అనుగుణంగా ఇప్పుడు 23 వేల మందికి కన్వేయన్స్ డీడ్లు, కొత్తగా మరో ఐదు వేల మందికి పట్టాలు ఇస్తున్నారు' అని మాధవ్ పేర్కొన్నారు.

# వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం

**- వికసిత్ భారత్ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (వన్‌నేషన్): వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దేశం నిర్దేశించుకున్న భారీ ఆర్థిక లక్ష్యాలను సుదూర ఆశయాలుగా కాకుండా, తక్షణ కార్యాచరణ బాధ్యతగా తెలంగాణ భావిస్తోందని చెప్పారు. శనివారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 'వికసిత్ భారత్ వైపు భారతదేశ ప్రయాణానికి ఆర్థిక సహకారం' సదస్సులో భట్టి మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని కేంద్రం లేదా రాష్ట్రాలు విడివిడిగా సాధించలేవని, సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం కేవలం నిధులను కోరేందుకు కాకుండా, స్పష్టమైన అభివృద్ధి ప్రణాళిక, దీర్ఘకాలిక లక్ష్యంతో ఈ చర్చలో పాల్గొంటోందని తెలిపారు. తెలంగాణ బలమైన ఆర్థిక పునాదులతో తదుపరి దశ వృద్ధికి సిద్ధంగా ఉందని చెప్పారు. 2025-26లో రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని, ప్రస్తుత ధరల ప్రకారం 10.7 శాతం వృద్ధి నమోదైందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, ఇది జాతీయ సగటు రూ.2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలని వివరించారు. సేవల రంగం 13.5 శాతం, ద్వితీయ రంగం 9.4 శాతం వృద్ధి సాధించాయని తెలిపారు. ఇదే వృద్ధి పథంలో కొనసాగితే 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ 1.21 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా ఉందని.. అయితే రాష్ట్ర ప్రభుత్వం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించిందని వెల్లడించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నిర్మించాలంటే మౌలిక వసతులకు నిధులు సమకూర్చే విధానంలో మార్పు అవసరమని భట్టి పేర్కొన్నారు. అభివృద్ధి ఒకే నగరానికి పరిమితం కాకూడదన్న లక్ష్యంతో తెలంగాణ 'క్యూర్, ప్యూర్, రేర్' పేరుతో మూడు పరస్పర అనుసంధానిత ఆర్థిక ప్రాంతాలతో ప్రత్యేక అభివృద్ధి నమూనాను రూపొందించిందని పేర్కొన్నారు.

# 6నెలల్లో వెయ్యికోట్లు

'పుష్పా' ఫ్రాంచైజీ, యానిమల్, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలతో ఒకే ఏడాది వేలకోట్ల వసూళ్లు రాబట్టి సినీ సామ్రాజ్యానికి క్వీన్‌గా అవతరించింది రష్మిక మందన్న. ఇక ఏ హీరోయిన్‌కైనా ఈ స్థాయి ట్రాక్ రికార్డు కష్టమే అని అంతా అనుకుంటున్న తరుణంలో ఉన్నట్టుండి మలయాళ భామ మమితాబైజు ఊడిపడింది. ఆర్నెల్ల క్రితం ధనుష్‌తో ఆమె నటించిన 'కర' సినిమా పెద్దగా ఆడలేదు. కానీ 50కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇక అక్కడ్నుంచి మొదలైంది మమితాబైజు విజయవిహారం.

ప్రదీప్ రంగనాథ్‌తో ఆమె నటించిన 'డ్యూడ్' సినిమా వందకోట్ల వసూళ్లు రాబట్టింది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి నటించిన 'జననాయగన్' 300కోట్లు, రీసెంట్‌గా విడుదలైన మలయాళ చిత్రం 'బెత్లహోమ్ కుటుంబ యూనిట్' చిత్రం 300కోట్లు, సూర్య తాజా బ్లాక్‌బస్టర్ 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో 260కోట్లు.. ఇలా కేవలం ఆరు నెలల వ్యవధిలోనే తన సినిమాల వసూళ్లతో వెయ్యికోట్ల మార్క్‌ని దాటేసింది మమితా బైజు. ఆమె నటించిన మూడు సినిమాలు వరుసగా 200కోట్ల వసూళ్లు రాబట్టడం విశేషం.



# హీరో సుహాస్‌పై వర్ణ వివక్ష విమర్శలు



గ్లామర్ ప్రపంచమైన సినిమా రంగంలో టాలెంట్ ముఖ్యం కానీ రంగు, రూపాలు కాదనే విషయం మరోసారి చర్చనీయాంశమైంది. తాజాగా 'మండాడి' సినిమా సక్సెస్ ఈవెంట్‌లో ఆ చిత్ర దర్శకుడు చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో సంచలనం సృష్టించాయి. తన సినిమాలో నటించిన టాలీవుడ్ నటుడు సుహాస్ కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న అవమానాల గురించి ఆ దర్శకుడు ప్రస్తావించారు. సుహాస్ నల్లగా ఉన్నాడంటూ కొందరు తీవ్రమైన కామెంట్లు చేశారని, తన సొంత ఊర్లోనూ రంగును బేస్ చేసుకుని కొందరు ఎద్దేవా చేశారని సుహాస్ ఎమోషనల్ అయిన విషయాన్ని ఆ డైరెక్టర్ గుర్తుచేసుకున్నారు. తమిళనాడు వంటి ప్రాంతాల్లో రంగు ఆధారంగా వివక్ష చూపించరని, ఏ నటుడిని వారి కలర్ ఆధారంగా అంచనా వేయకూడదని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ వ్యాఖ్యలు టాలీవుడ్‌ని ఉద్దేశించి దర్శకుడు చేశాడని పలువురు తప్పుబడుతున్నారు. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ నటుల రంగును బట్టి వారిని అంచనా వేయరని. స్నేహితుల మధ్య సరదాగా లేదా చిన్నతనంలో రంగును ఉద్దేశించి చేసుకునే కామెంట్లను కొందరు పెద్దవి చేసి చూడటం సరికాదని అభిప్రాయపడుతున్నారు.

## అమ్మాయిల చదువు కోసం..

# సెలబ్రిటీల 'సంకల్ప్'



ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబరు 17 వరకు దేశవ్యాప్తంగా 'సేవా సంకల్ప్ అభియాన్' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటిల్లో సినీ సెలబ్రిటీలూ భాగమవుతున్నారు. తాజాగా ముంబయిలో లాల్‌బాగ్‌చా రాజాను దర్శించుకున్న రణ్‌వీర్ సింగ్ , రణ్‌బీర్ కపూర్, అలియా భట్ వారు చేయనున్న మంచి పనుల గురించి వివరించారు. "నేను 'సేవా సంకల్ప్ అభియాన్'లో చేరి 1,000 మంది బాలికలను చదివిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ మంచి పనిని వినాయకుడు నా వెనక ఉండి నడిపిస్తాడని నమ్ముతున్నాను" అని రణ్‌వీర్ తెలిపారు. అలియా భట్ , రణ్‌బీర్ కపూర్ కూడా ముందుకు వచ్చి.. ముంబయిలోని 20 పాఠశాలలను పునరుద్ధరించే బాధ్యతను స్వీకరించనున్నట్లు చెప్పారు. ఇక ఇప్పటికే ఈ కార్యక్రమంలో అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ కూడా భాగమైన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా ఓ ప్రకటన చేశారు. 1000 మంది మహిళలకు ఉచితంగా స్కిల్ డెవలప్‌మెంట్ (నైపుణ్యాభివృద్ధి) శిక్షణ అందించనున్నట్లు ప్రకటించారు.

# కత్రినాకు మద్దతుగా నిలిచిన నటి



బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ ప్రసవానంతరం బరువు పెరిగారంటూ సోషల్ మీడియాలో పలువురు విమర్శలు గుప్పించారు. వీటిపై నటి సోనారికా భదోరియా స్పందించారు. తల్లి అయిన తర్వాత మహిళల శరీరంలో వచ్చే మార్పులను ప్రశ్నించడం సరికాదన్నారు. కత్రినాకు మద్దతు తెలుపుతూ పోస్ట్ పెట్టారు. ఇది కేవలం కత్రినాకు సంబంధించిన విషయం మాత్రమే కాదని.. ప్రతి మహిళా ఇలాంటి ట్రోలింగ్‌ను ఎదుర్కొంటున్నారన్నారు. "బిడ్డకు జన్మనివ్వడం చిన్న విషయం కాదు. ఆ సమయంలో మహిళ శరీరం ఎన్నో మార్పులకు లోనవుతుంది. ప్రసవం తర్వాత కోలుకునేందుకు ఒక్కొక్కరికి ఒక్కో సమయం పడుతుంది. అలాంటప్పుడు ఆమె ఎలా కనిపిస్తోంది? ఎంత బరువు పెరిగింది? అనే దానికంటే.. ఆమె బిడ్డకు జన్మనివ్వడం కోసం ఎంత కష్టపడింది.. ఆ బిడ్డను పెంచడం కోసం ఎన్ని నిద్రలేని రాత్రులు గడపనుంది.. వంటివి అర్థం చేసుకోవడం ముఖ్యం. తల్లి కావడానికి మహిళలు సర్వస్వం త్యాగం చేయాలని చెప్పే ఈ ప్రపంచంలో.. మాతృత్వం అనంతరం ఆమె శరీరంలో ఎలాంటి మార్పు రాకూడదని ఆశించే వాళ్లు కూడా ఉండడం సిగ్గుపడాల్సిన విషయం" అని అన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ,** RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**